

గొర్రిగెడ్డ బ్రిడ్జిని పూర్తి చేయాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీ గొర్రిగెడ్డ, కొండవీధి ప్రాంతాలకు సంబంధించిన బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని శనివారం గిరిజనులు ఆందోళన చేపట్టారు. వర్షాకాలంలో బ్రిడ్జి దాటి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు గొర్రిగెడ్డి దిగి రావాలంటే భయందోళనకు గురవుతున్నారని వాపోయారు. తక్షణమే ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తిని మా కష్టాలు తీర్చాలని వారు కోరారు. మాజీ ఎంపీటీసీ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అక్షరాల పేరుతో వేల రూపాయలు దోచేస్తున్న విద్యా సంస్థలు

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్

విశాలాంధ్ర - అనకాపల్లి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీ ఐటమ్స్ అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని నారాయణ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జీ, జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్షరాల పేరుతో వేల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారన్నారు. అంతేకాకుండా 15000 నుంచి 35000 వరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పేరుతో వారి కళాశాల పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నాయకులు దేవిశ్రీప్రసాద్, సాయి తేజ, నాయుడు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి, హాస్టల్ వర్కర్స్‌కు తల్లికి వందనం ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర - అనకాపల్లి: తల్లికి వందనం పథకాన్ని అంగన్వాడి, హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్‌కు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా సమావేశం కొడుగంటి గోవిందరావు భవనంలో శనివారం కె.త్రినాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ అంగన్వాడి హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్‌కు తప్పనిసరిగా తల్లికి వందనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు పొందలేని వర్కర్స్ అందరికీ తల్లికి వందనం అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాల వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువులు చాలా కష్టతరంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ఇస్తున్న తల్లికి వందనం అంగనవాడి, హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు ఇచ్చి వారి పిల్లల విద్యకు సహకరించాలని దొరబాబు ప్రభుత్వాన్ని కోరారు. హాస్టల్ అవుట్సోర్స్ వర్కర్స్ ఇప్పటికే లోకేష్ దృష్టికి తల్లికి వందనం తమకు అమలు చేయాలని విషయం తీసుకెళ్లారన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే.త్రినాథ్. ఏఐటీయూసీ నాయకులు వి.రాజు, విత్తనాల పోతు రాజు, సత్యనారాయణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై పురుషోత్తం కోరారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డి.ఎస్.పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని పి.యల్. పురం సమీపంలో ఉన్న తిరుమల విద్యాసంస్థలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలు అలవాటు చేసుకుని విద్యార్థుల జీవితం నాశనం చేసుకోవద్దని కోరారు. తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యాసంస్థకు పేరు తెచ్చే విధంగా విద్యార్థులు నడవడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు స్నేహితులు ఆర్థికసాయం

విశాలాంధ్ర - గొలుగొండ: తమతో పాటు చదువుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్ననాటి స్నేహితులకు ఆర్థిక సహాయం అందించి ఏ కష్టం వచ్చినా తామున్నామని పూర్వపు విద్యార్థులు మానవత్వాన్ని చాటుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో 1994 -95 సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థులు తమతో పాటు చదివిన పాత కృష్ణా దేవి పేట గ్రామానికి చెందిన కయ్యం శ్రీలక్ష్మి, కృష్ణ దేవి పేట గ్రామానికి చెందిన పైల అప్పలనాయుడు, అనవర్తికి చెందిన జి.రవిబాబులుకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి(పోలీస్) అలివేణి మంగ, రాణి, దేవుడమ్మ మాట్లాడుతూ నర్సీపట్నం వివేకనంద కళాశాలలో ఇటీవల నిర్వహించిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనంలో వారందరికీ ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఆర్థికసాయాన్ని అందించామన్నారు.

తల్లికి వందనంపై వైసీపీ తప్పుడు ప్రచారం తగదు

విశాలాంధ్ర -రాంబిల్లి: తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం మానాలని జెడ్.చింతువా పంచాయతీ టిడిపి అధ్యక్షులు చెల్లూరి ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ.2వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలని, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలన్నారు. అలా చేయకుంటే వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళ్తుందని హెచ్చరించారు. అసత్య ఆరోపణలని భరించేది లేదని, నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు' అంటూ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు.

25న ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: కార్పొరేట్ సంస్కృతికి ప్రత్యామ్నాయంగా ప్రజా కళలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పొంతపల్లి రామారావు అన్నారు. ఈనెల 25న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రథమ మహాసభ అనకాపల్లిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజానాట్య మండలి సభ్యులు తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య వరుస్తున్నారు. శనివారం కె.కోటపాడులో పొంతపల్లి మాట్లాడుతూ ప్రజల కోసమే కళలు ఏర్పాటయ్యాయని, వాటి లక్ష్యాన్ని నిర్దేశం చేసుకొని నిరంతరంగా ప్రజలను జాగృతం చేసే సంస్థ ప్రజానాట్యమండలి అన్నారు. నిజాం రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి తమ ఆటపాటల ద్వారా పీడిత ప్రజల్లో చైతన్యం నింపి పోరాటాలకు ఉసిగొల్పిందన్నారు. ప్రజానాట్యమండలి 1943లో ప్రారంభించబడి ఎన్నో ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. కళాకారులు యువకులు ఈ మహాసభల్లో పాల్గొనాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడి బాబు, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - చోడవరం: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని చోడవరంలో రాక్ ఫ్రెండ్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, సంఘ సేవా సంస్థలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సకురు కోటేశ్వరరావు 13వ సారి రక్తదానం చేసి, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. "రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణాలను రక్షించగలమని, అందరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు. వారందరికీ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాక్ ఫ్రెండ్స్ సభ్యులు నరేంద్ర, షణ్ముఖ, నాయుడు, చక్రీ, మధు, మూర్తి, సాయి కృషిని నిర్వాహకులు అభినందించారు.

ఘనంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు మండల జనసేన నేతలు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ ఎమ్మెల్యే కప్ టోర్నమెంట్‌ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో మండల జనసేన నాయకులు ప్రోత్సాహంతో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఇందల రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బలిరెడ్డి అప్పారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బలిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కిట్ బాక్సింగ్ ఎమ్మెల్యే కప్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జన్మదినం సందర్భంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గండి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ బయలుపూడి దేముడు బాబు, సింగంపల్లి శ్రీనివాసరావు, నారపాడు కొండాజీ, మామిడి శంకర్రావు, బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమార్, పల్లా రమణ, సబ్బవరపు రమణ, బోకం స్వామి నాయుడు, టి.శేఖర్, కొల్లి కృష్ణ, జెట్టి ప్రసాద్, నీటిపల్లి దేవుడు (కొండబాబు), పల్లి మంగరాజు పాల్గొన్నారు.

తల్లికి వందనం జమతో వెల్లివిరిసిన ఆనందం

విశాలాంధ్ర - కోటవురట్ల: తల్లికి వందనం పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి తల్లుల ఖాతాలకు సొమ్ము జమ చేసిన సందర్భంగా తల్లులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైలాసపట్నం గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు భీముని మాణిక్యాలరావు ఆధ్వర్యంలో గ్రామంలో తల్లికి వందనం పథకంలో లబ్ది పొందిన తల్లులంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ ఒకరికే అమ్మబడి ఇచ్చేవారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం లో డబ్బులు జమ చేయడం ఆనందంగా ఉందన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా పిల్లల విద్యాభివృద్ధికి ఇతర కుటుంబ అవసరాలకు ఈ డబ్బులు ఎంతగానో ఉపయోగపడుతుందని తల్లులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పల దేవి, కుడుముల లక్ష్మి, కాళ్ల దుర్గ, చెక్కా రామలక్ష్మి, పాయకరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురం పాప, జిల్లా తెదేపా వాణిజ్య విభాగం కార్యదర్శి సుంకర బాబ్జి, తెదేపా జనసేన నాయకులు కృష్ణ, వంకల వెంకట అప్పారావు, తంగేటి రాంబాబు, సప్పారపు సత్తిబాబు, పాడి నాగేశ్వరరావు, కుడుముల రమణ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా పెదిరెడ్డి చిట్టిబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా పాయకరావుపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు

పెదిరెడ్డి చిట్టిబాబు నియమితుల య్యారు. ఈ మేరకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల రాంబాబు, కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాలువలో పూడికతీత పనులు

విశాలాంధ్ర - నక్కపల్లి: పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో పంట భూములకు సాగునీరు అందించే భూమి కాలువలో పూడిక తీత పనులు ప్రారంభించారు. సాగునీటి సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పనులు ప్రారంభించినట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెద్దం బుజ్జి, చైర్మన్ గెద్దం చైతన్య తెలిపారు. రానున్న వర్షాకాలం కారణంగా పంట భూములకు సులువుగా సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాయక రావుపేట జనసేన నాయకులు తోట నగేష్, పాయకరావుపేట

జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు యగదాసు నానాజీ, నక్కపల్లి మండల జనసేన అధ్యక్షులు వెలగా సుధాకర్, ఉపాధ్యక్షులు నల్లల రత్నజీ, పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు ఆచంట దొర, పాయకరావుపేట టిడిపి అధ్యక్షులు యళ్ళ వరహాలు బాబు, పాయకరావుపేట రూరల్ అధ్యక్షులు చించలపు పద్దు, టిడిపి మాజీ మండలం అధ్యక్షులు దేవవారపు సత్య నారాయణ, జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి పల్లి దుర్గారావు, పొడకట్ల పాపారావు, టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ వైబోయిన రమణ, పల్ల బాబురావు, కర్రి బాబురావు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో గణపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి 34వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అరుకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌బిఆర్ పాలెం పాల సొసైటీలో ఇద్దరు డైరెక్టర్లు ఎన్నిక

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని బంగారమ్మపాలెం ఎస్.బి.ఆర్ పాలెం పాల సొసైటీ లో ఇద్దరు డైరెక్టర్లను సీనియర్ టీడీపీ నాయకులు దొడ్డి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాల సొసైటీ పాడి రైతులు దొడ్డి సూరిబాబు, దాడి వెంకటి లను డైరెక్టర్లుగా రైతులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు దొడ్డి సోమేశ్వరావు ,దొడ్డి రాజుకోటి, దొడ్డి ముత్యాలనాయుడు, ఆడారి కోటి, కొణతాల కృష్ణ, కిల్లి సింహాచలం, సూరిశెట్టి రమణ, దొడ్డి రామప్పడు, దాడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మయ్య వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది యోగా చేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, ఏఓ జీవీఎస్.గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ డి.సురేష్ కుమార్, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తిబాబు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు యోగా చేశారు.

దేవరాపల్లి: మండల ప్రధాన కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగాంధ్ర వారోత్సవాలు నిర్వహించారు. అలాగే కొత్తపెంట గ్రామంలో శనివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ ఈ.సి ఈ.వెంకటేష్, ట్రైనర్లు పంచాయతీ కార్యదర్శులు పోతల మంగవతి, జి.గోవిందరావు, సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి రొంగలి భవాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎ.చంటి, డిజిటల్ అసిస్టెంట్ కె.అరుణ, ఎ.ఎన్.ఎమ్ జి.రమాదేవి, సర్వేయర్ ఎండి గౌస్ ప్రజలకు నిత్యం యోగా వల్ల ఆరోగ్యం, మనసుకు కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ములకలాపల్లి, కొత్త పెంట గ్రామాల ఉపాధి హామీ శాఖ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది గ్రామ పెద్దలు, గ్రామ ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపాధి హామీ పథక శ్రామికులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలో ధర్మవరంలో గల మెప్మా కార్యాలయంలో యోగ ఆంధ్రాలో భాగంగా మహిళలకు ప్రత్యేకంగా యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ గంగాధర్ మాట్లాడుతూ రోజు యోగ సాధన చేయడం ద్వారా శరీరంలో రుగ్మతలు పోయి సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకి ఒక గంట యోగ చేయడం ద్వారా నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న టెన్షన్లు, ఒత్తిడి నుండి ప్రశాంతత ఏర్పడి చేసే పనిని శత శాతం పూర్తి చేయడానికి ఆత్మనూన్యతా భావంతో పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెప్మా సిఎం ఎం.పద్మావతి మాట్లాడుతూ మీరంత డ్వాక్రా గ్రూపుల్లో గల మహిళలకు ఈ యోగా తర్ఫీది ఇవ్వడం ద్వారా వారు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించిన వారమువుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఉమాదేవి, సిఎల్ఆర్పి కృష్ణవేణి, వెలుగు సీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలోని వెంకటాపురం గ్రామంలో యోగా నిర్వహించారు. యోగాంధ్రలో భాగంగా స్థానిక పంచాయతీలో స్థానిక నాయకులకు, అధికారులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టీడీపీ సీనియర్ నాయకులు ముప్పిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన అచ్యుతాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఆనందం పొందవచ్చన్నారు. అనారోగ్య సమస్యలు కూడా దూరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం యోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాల డెమో కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఎంపీడీవో డి.సీతారామరాజు, తహశీల్దార్ నర్సింహమూర్తి, వేంపాడు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కే.రఘు ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు యోగా ప్రోటోకాల్ ఆసనాల డెమో చేశారు. ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6 గంటలకే రేవు పోలవరంలో జరిగే నియోజకవర్గ స్థాయి యోగా ప్రదర్శనకు నక్కపల్లి మండలం నుంచి ఎక్కువమంది హాజరు కావాలని కోరారు. యోగా గురువులు దవరసింగి రాంబాబు, డీఎన్‌వీ సాయి, సీడీపీవో శ్రీ విద్య, సూపర్ వైజర్లు లలిత, సత్యవతి, ఆర్ఐ శ్రీపాద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ఈ మండలం చౌడువాడలో శనివారం సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ నిర్వహించారు.

అత్యధిక సంఖ్యలో విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు యోగాసనాల వల్ల ఆరోగ్యం బాగుంటుందని డిప్యూటీ తహసిల్దార్ రమేష్ బాబు అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే యోగపై అవగాహన కల్పించేలా పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను సర్పంచ్ దాడి ఎరుకనాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సురేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా నిందితుల అరెస్టు

విశాలాంధ్ర - అనకాపల్లి: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ టీ.వీ.విజయ్ కుమార్ తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరులతో ఉండాలని కేసు వివరాలను వెల్లడించారు. ఎస్సై డి.ఈశ్వర రావుకు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం గూడ్స్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేయగా బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి బైకు, వారి వద్ద ఉన్న బ్యాగు వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బ్యాగులు పరిశీలించగా అందులో 10 కేజీల గంజాయి ఉందని పట్టుబడ్డ నిందితులను వివరాలు అడగ తమిళనాడుకు చెందిన రామన్ ప్రభ హర్, కారుతి వీర దేవర జయ వీరన్‌లు విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో 10 కేజీల గంజాయిని 20 వేలు రూపాయలకు కొనుగోలు చేసి బైక్‌పై అనకాపల్లి వచ్చి ట్రైన్ ద్వారా తమిళనాడు వెళ్లడానికి వచ్చినట్లు తెలిపారని చెప్పారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమైండర్ తరలించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై డి. ఈశ్వరరావు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దళిత బాలిక, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను తీవ్రంగా ఖండిస్తూ మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తీర్మానం చేసింది. స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద శనివారం మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల సంఘ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి రిజర్వేషన్లతో కలిసి మెలిసి ఉన్న ఎస్సీలను వర్గీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. క్రిమిలేయర్ చట్టాన్ని న్యాయపరంగా అడ్డుకొని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకుంటామన్నారు. దళితులకు ఇచ్చిన ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం ఆపేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత కాలనీల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, భూమి కొనుగోలు పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం గౌరవ అధ్యక్షులు కార్లి సాయి సుందరరావు, ప్రధాన కార్యదర్శి పతివాడ నాగభూషణం, సమన్వయకర్త సబ్బరపు మాలిబాబు, సంఘ ప్రతినిధులు పరవాడ అప్పారావు, కన్నాబత్తుల రాజు,తాడి ఎర్నాబాబు, కడారి రాజు, అంబేద్కర్ సేవా సంఘం నాయకులు రొప్పల రాజు, తెరపల్లి శ్రీరామ్, దొడ్డి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

దాతలకే ఆదర్శం ఈ దివ్యాంగుడు... - పేదరికంలోనే సేవలు....

విశాలాంధ్ర - చోడవరం: అతనో దివ్యాంగుడు, పైగా కడు పేదవాడు. ఎవరో సహాయం చేస్తేనే కాని, గడవని పరిస్థితి. అయినా మనిషిగా పుట్టిన తాను సమాజానికి ఏదో చేయాలని తపన ఆ దివ్యాంగుడ్ని ఓ గొప్ప దాతగా చేసింది. కడు పేదరికంలో కూడా తన వద్ద ఉన్న దాంట్లో తోటి వారికి సాయం చేయాలన్న సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అతడు. ఉన్నవాడు సహాయం చేయడం గొప్ప కాదు, తాను పేదరికాన్ని అనుభవిస్తూ ఒక అనాధ, వికలాగుండు అయి ఉండి కూడా పుస్తకాలు అమ్మగా తాను సంపాదించిన డబ్బులలో సగ భాగం తన లాంటి దివ్యాంగులకు, అనాదలకు భోజనాలు పెడుతూ వాళ్ళ ఆకలి తీరుస్తున్నాడు. అతనే చోడవరం మండలం వెంకన్నపాలెంకు చెందిన ముప్పల మల్లయ్య కుమారుడు శ్రీను. ఇతని సేవలు ఎంతో మందికి ఆదర్శం. బహుశా ఆకలి విలువ తెలిసిన వాడు అనాధ బ్రతుకు ఎంత కష్టంగా ఉంటుందో చూసినవాడు కాబట్టి వికలాంగుడుగా 10 ఏళ్ల వయస్సు నుంచే ఆ భాధ, ఎలా ఉంటుందో అనుభవిస్తున్న వాడు.... ఇంకొకరికి సహాయంగా ఉండాలని భావిస్తాడు. అయినవాళ్ళు ఛీ కొట్టినా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా బ్రతు కుతూ, ఇలాంటి మంచి మనసు చాటుకుంటున్నాడు శ్రీను. స్వార్థం తో డబ్బుకోసం ... మోసాలు, దోపిడీలు చేస్తూ బ్రతుకుతున్న ప్రస్తుత సమాజానికి ఇలాంటి వ్యక్తులు ఆదర్శమనే చెప్పాలి. ఇలాంటి వ్యక్తిని ప్రభుత్వాలు దాతలు సహకరిస్తే మరెన్నో కార్యక్రమాలు చేయగలరు.

న్యాయవాద వృత్తిలో రాణించాలంటే నీతి, నైతికత ముఖ్యం

హైకోర్ట్ న్యాయమూర్తి చీమలపాటి రవి

విశాలాంధ్ర - సబ్బవరం: నీతి, నైతికత అనేవి న్యాయవాద వృత్తిలో రాణించడానికి ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి గౌరవ జస్టిస్ చీమలపాటి రవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మరియు దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ నిర్వహిసున్నా మూడురోజుల లీగల్ ఓరియెంటేషన్ లోని మూడవ రోజు ముగింపు కార్యక్రమము నకు ముఖ్య అతిధిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి గౌరవ జస్టిస్ చీమలపాటి రవి విచ్చేసి న్యాయ వాదులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో రాణించడానికి ముఖ్యమైన లక్షణాల గురించి మాట్లాడుతూ , నీతి, నైతికత, అనేవి చాలా ముఖ్యమైన వని అన్నారు. కరెర్ మీద ఫోకస్డ్ గా ఉండాలని అంటూ, న్యాయవాది రానించాలంటే ఎంతో ఓపిక ను అలవర్చుకోవాలని, సీనియర్ న్యాయ వాదులను కలుస్తూ వారి సలహాలు తీసుకొని పని చేస్తే ఏ గాడ్ ఫాథర్స్ కూడా అవసరం లేదని సొంతంగా ఎదగవచ్చు అని అన్నారు.న్యాయ వాది ముందుగా మనము చట్టాన్ని పాటిస్తూ ఇతరల కు ఆదర్శం గా నిలవాలని అన్నారు. మొత్తం గా క్రమశిక్షణ కు మారు పేరుగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్ రెడ్డి, దామోదరం సంజీవయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.సూర్య ప్రకాష్‌రావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ ఆంధ్రప్రదేశ్, ఆలూరి రామి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిగినీడి చిదంబరం, రాష్ట్ర బార్ కౌన్సిల్ విశాఖపట్నం సభ్యులు పి.నరసింగారావు, గంటా రామారావు, శ్రీ కీర్తి రామ జోగేశ్వరరావు పాల్గొన్నారు.

అనుమతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని ఒక ప్రైవేటు విద్యాసంస్థ ఇటీవల ఒక అకాడమీ స్థాపించి ఐఐటి, నీట్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని చెప్పి జూనియర్ ఇంటర్మీడియట్ లో విద్యార్థులకు ఎలా అడ్మిషన్లు జరుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. జనార్ధనరావు ఆరోపించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్ ఎస్ ఎస్ ఎస్ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలంటే కనీసం 8000 ఎస్ ఎఫ్ టి భవనం కనీసం ఐదు సంవత్సరాలు లీజు అగ్రిమెంటుతో పాటు, కాలేజీ కోడ్, రికగ్నిషన్ సర్టిఫికెట్ బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ నుండి ఉండాలని అన్నారు. అలాగే ఫైర్,శానిటరీ, స్టాండర్డ్ సౌండ్ నెస్ ఎన్ ఓ సి సర్టిఫికెట్లతో పాటు ట్రాఫిక్ ఎన్ఓసీ, ఆట స్థలము ఉండాలని అన్నారు. అలాగే ఒక కళాశాలకు మరో కళాశాలకు మధ్య దూరం కనీసం రెండు కిలోమీటర్లు దూరం ఉండాలని అన్నారు. అలాగే ఎఫ్ డి ఆర్ కింద నాలుగు లక్షలు రూపాయలు ప్రభుత్వం పేరిట డిపాజిట్ చేయాలన్నారు. అంతేకాకుండా త్రీ సభ్య కమిటీ కళాశాలను పరిశీలించిన పిమ్మట ఆమోదం సర్టిఫికెట్ ఉండాలని అన్నారు. ఈ నిబంధనలు పాటించకుండా మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ విద్యా సంస్థ సుమారు 100 మందిని 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నారని ఆరోపించారు.ఈ విషయమై జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ లకు ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామనన్నారు. తక్షణమే పై అధికారులు ఈ విషయమై విచారణ చేపట్టి ఈ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు రాష్ట్ర ఏపీ జేఎంఏ రాష్ట్ర కమిటీ కౌన్సిల్ మెంబర్ కె. నాగేశ్వరావు మాట్లాడుతూ అనుమతులు లేని కళాశాలలో విద్యార్థులను ఇంటర్మీడియట్ లో చేర్పించవద్దని, తల్లిదండ్రులు మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శేషగిరిరావు నవోదయ కాలేజీ ప్రిన్సిపాల్ బీశెట్టి మురళి ప్రసాద్, ఏపీ జేఎంఏ జనరల్ సెక్రటరీ ఆర్. కృష్ణమోహన్,జిల్లా ఉపాధ్యక్షులు టి మాణిక్యాలరావు,రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ కాలేజీ డైరెక్టర్ పోతల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనకు 11 ఏళ్లు

విశాలాంధ్ర - పాయకరావుపేట: దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ సుపరిపాలన 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాయకరావుపేటలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ వికసిత భారతదేశవు అమృతకాలం, సేవ, సుపరిపాలన, సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బివిఎస్ వర్మ, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రవిరాజు, కో కన్వీనర్ డాక్టర్ బొల్లవరపు రత్న భరత్, పాయకరావుపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీరంగం రమేష్, మండల అధ్యక్షులు మంచాల గాంధీ, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, కొనే రంగయ్య స్వామి, కలిగట్ల మూల స్వామి, దాడి శ్రీను, ఏసురత్నం, నాగభూషణం, దాసరి జగదీష్, వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గణబాబును కలిసిన బుచ్చిరాజు

విశాలాంధ్ర -సబ్బవరం : మండలంలోని అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు)శాప్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ను శనివారం మర్యాదపూర్వకంగా వారి స్వగృహానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ను దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గండి దేముడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, వాకాడ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

16న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర- సబ్బవరం: మండలం లోని సబ్బవరం డి-2 సెక్షన్ పరిధిలోని 33/11 కె వి అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అడిషనల్ బ్రేకర్ (ఆర్ డి ఎస్ ఎస్) స్కీమ్ పనులు కారణంగా ఈ నెల 16న సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.దీని వలన అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, మొగలిపురం, బోధువలస, అయ్యన్నపాలెం , మర్రిపాలెం, అంతకాపల్లి, వంగలి,రాయపుర అగ్రహారం, టెక్కలిపాలెం, నాయనమ్మపాలెం, ఆరిపాక, గొట్టివాడ, పెదయతపాలెం, బంగారమ్మపాలెం, అద్దురు, ఎల్లుపి, నాయనమ్మపాలెం, లగిశెట్టిపాలెం, గాలిభిమవరం, చినయాతపాలెం, కిల్లివానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల ఎపి ఈ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండల పరిధిలో యోగా శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం: జిల్లా కలెక్టరు ఆదేశాలు ప్రకారం శనివారం చోడవరం మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల యందు యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీవో

పి.ఆంజనేయులు తెలిపారు. ఈ శిక్షణను కార్యక్రమాన్ని శనివారం ఉదయం 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు అన్ని సచివాలయముల యందు ఉన్న 225 శిక్షణ కేంద్రములయందు జరిగినది. శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది అన్ని యోగా వెన్యూ ల యందు హాజరు అయిన గ్రామస్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. మండల పరిధిలో 26 సచివాల యముల యందు ఉన్న 225 శిక్షణా కేంద్రముల యందు 8456 మంది గ్రామస్తులకు డెమో యోగా శిక్షణ ఇవ్వబడినది అన్నారు. యోగా డెమో శిక్షణా కార్యక్రమంలో ఎం.పి.పి గాడి కాశమ్మ, తహసీల్దారు పి.రామారావు, సి.ఐ. అప్పలరాజు, ఈ.వో.పి.ఆర్.డి, మండల పరిషత్ సిబ్బంది, యోగా శిక్షణ గురువు గణేష్, ఉపాధి హామీ, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగుల కేజీబీవీ హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - వి.మాడుగుల : వి.మాడుగుల కేజీబీవీ టైప్ 4 హాస్టల్ నందు బాలికలు ప్రవేశానికి అడ్మిషన్లు కోరుతున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.హిమబిందు శనివారం ఓ ప్రకటనలో మీడియాకు తెలిపారు. 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినులు, సంవత్సరాదాయం రూ. 1,44,000 లు. లోపు గల వారు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏదైనా అంగవైకల్యం ప్రాధాన్యతను బట్టి ప్రభుత్వ రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని తెలియజేశారు. ఆసక్తిగల బాలికలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర - అచ్యుతాపురం : రక్తదానం ప్రాణదానంతో సమానమని శ్రీస్వామీ వివేకానంద స్వచ్ఛంద సంస్థ సేవా సంఘం అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు అన్నారు . చోడిపల్లి అప్పారావు ఇప్పటికి 45 సార్లు రక్తదానం చేసి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు . శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా మండలంలో హరిపాలెం గ్రామంలో శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో అనకాపల్లి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు . హరిపాలెం గ్రామానికి చెందిన కాండ్రేగుల వెంకట అప్పారావు నేటితో 29సార్లు రక్తదానం చేసారన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి లక్ష్మి సూర్యనారాయణ, శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు కశిరెడ్డి అప్పలనాయుడు, రామారావు, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.